





# ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో 5 చెక్ పోస్ట్లు

**చెక్ పోస్ట్ ల వద్ద 24/7 పకడ్బందీగా తనిఖీలు.**

**చెక్ పోస్ట్ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి ): అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో 05 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి మద్యం, డబ్బు ఇతర అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలపలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం సాయంత్రం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దమ్మ స్టేజ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వివరాలు.

తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి – జిల్లెళ్ల చెక్ పోస్ట్, గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధి – పెద్దమ్మ చెక్ పోస్ట్,

ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి – బదనకల్ చెక్ పోస్ట్,

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి – ఫజుల్ నగర్ చెక్ పోస్ట్,బోయినపల్లి పోస్ట్ పరిధి నర్సింగాపూర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి మద్యం,డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఏర్పాటు చేసిన 05 చెక్ పోస్ట్ ల వద్ద జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా



ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందిని ఎస్పీ తెలిపారు.అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని అన్నారు.ఎన్నికల నియమావలిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీ వెంట ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ మహేష్ సిబ్బంది ఉన్నారు.

## ముందస్తు అనుమతి లేకుండా ఫిర్యాదులు చేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంకు రావద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఎన్నికల నిబంధనలు అమలవుతున్న వేళ ఇక పై ఎవరైనా ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ కు అందజేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు రావద్దని. ఏవైనా అత్యవసరమైన ఫిర్యాదులు చేయాలనుకున్నవారు ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్, ఏసీపీ, డీసీపీ స్థాయి అధికారులకు ముందుగా ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. మీరు చేసిన ఫిర్యాదుపై అధికారుల నుండి సరైన స్పందన లేకున్నా న్యాయం జరగలేదని అనుకున్నప్పుడు లేదా పోలీస్ అధికారులపై పనితీరుపై ఫిర్యాదులు అందజేయాలనుకున్న ఫిర్యాదుదారులు 8712685100 వాట్సాప్ నంబర్ సంక్షిప్త మెసేజెలు లేదా వాయిస్ మెసేజ్ లను చేయాల్సి వుంటుంది. ఇలా వచ్చిన మెసేజ్ లను పరిశీలించిన అనంతరం ఫిర్యాదు దారులు పోలీస్ కమిషనర్ ను ప్రత్యక్షంగా కలిసేందుకు సమయాన్ని కేటాయించడం బడుతుంది. కేటాయించిన సమయంలో మాత్రమే ఫిర్యాదు దారులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు రావాల్సి ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన తెలియజేసారు.

## రూరల్ మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

**పలు కుటుంబాలకు పరామర్శ...**

ఖమ్మం రూరల్: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మంగళగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెటి వెంకన్నను పరామర్శించి ఓదార్చారు. అదే గ్రామంలో మృతిచెందిన బుర్రా వీరబాబు మృతదేహాన్ని, కస్నాతండాలో మృతిచెందిన గుంటి కృష్ణమూర్తి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. అరెకోడు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఈ పర్యటనలో ప్రసాద్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, సుదగాని ఉపేందర్, గొనే భుజంగ రెడ్డి, పాపానాయక్, ఉపేందర్, బొజెడ్ల వెంకటయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, గునిగంటి రమేష్, యువనేత గోపి, ప్రభాస్ తదితరులు ఉన్నారు.

## రాయల నాగేశ్వరరావును కలిసిన కాంగ్రెస్ నాయకులు



కూసుమంచి , అక్టోబర్ 10: ఢిల్లీ పర్యటన ముగించుకొని వచ్చిన టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ను పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. అయితే ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే నియోజకవర్గంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పాలేరు కాంగ్రెస్ సీటు ఆశిస్తున్న వారిలో రాయల నాగేశ్వరరావు కూడా ఉన్న సమయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు ప్రాధాన్యతను సంతరించుకుంది. కలిసిన వారిలో కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకుడు మంకిన వాసు ,యడవల్లి రాంరెడ్డి ,సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ,సర్పంచ్ కేతినేని వేణు ,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జర్రిపోతుల అంజనీ ,బత్తుల రమేష్ ,యడవల్లి నాగరాజు ఉన్నారు.

## హైవే కనెక్టివిటీ రోడ్కు మరమ్మత్తు ..



కూసుమంచి , అక్టోబర్ 10: లింగారంతండా గ్రామానికి నేషన్ హైవేకి కలుపుతూ వెళ్ళే లింక్ రోడ్ దగ్గర ఓ రైతు సంబందించిన పైపులు పగిలిపోవడంతో హైవే పనులను అడ్డగించడంతో మరమ్మత్తు గురైన విషయం గ్రామస్తులు పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే కందాళ స్పందించి సమస్యను పరిష్కరించి గ్రామానికి హైవే కి కనెక్టివిటీ రోడ్డుకు మరిమతులు చేపించారు. సమస్య పరిష్కారంతో గ్రామ సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు ,వార్డ్ నెంబర్ వడిత్యా బాలకృష్ణ , గ్రామస్తులు కందాలకు కృతజ్ఞతలు తెలిపారు.


## వీడియో కాన్ఫరెన్స్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ వాయిస్ టుడే ప్రతినిధి: మంగళవారం సాయంత్రం, మెదక్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం ను , జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్ పి రోహిణి ప్రియదర్శని , అదనపు కలెక్టర్ లు రమేష్ , వెంకటేశ్వర్లు ,లతో కలిసి, నిర్వహించారు.

ఈ సందర్భంగ రాజకీయ పార్టీ ప్రతినిధుల తో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో జరగాలని , ప్రతి అంశం ఎన్నికల నిబంధనలకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు . ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, నామినేషన్ ప్రక్రియలను సులభతరం చేసేలా సీ-విజిల్, ఈ-సువిధ యాప్ లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ- సువిద యాప్ ద్వారా పార్టీ సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొందవచ్చిని, అదే విధంగా నామినేషన్ కూడా ఈ-సువిద యాప్ ద్వారా వేసే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ కల్పించదని అన్నారు. పొలిటికల్ పార్టీలకు చెందిన వారు వారి బూత్ స్థాయి ఎజెంట్ల వివరాలను సమర్పించాలని కోరారు. ప్రచారాలను ఎప్పటికప్పుడు కమిటిల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలు వారిద్వారా పొలిటికల్ పార్టీలకు సంబంధించిన పోస్టర్ నుండి పాంప్లెట్ వరకు ప్రింటింగ్ చేసే ప్రతిదానిపై ప్రెస్ పేరు, సెల్ ఫోన్ మరియు వివరాలను తప్పక అచ్చువేయాలని, ఆ దిశగా స్పష్టమైన ఆదేశాలను ప్రింటింగ్ ప్రెస్ లకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, మంచినీరు, టాయిలెట్, షామియాన, వికలాంగుల కొరకు ర్యాంపులు వీల్ చైర్ మొదలగు మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్ని 24 గంటల లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రయివేటులో ఉన్న వాటిని 72 గంటల లోపు తొలగించాలని ఆయన తెలిపారు. వెబ్సైట్ లో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు, జిల్లా లోని వివిధ ప్రతిల ప్రతినిధులు పాల్గొన్నారు .



## నేను ఎప్పటికీ గర్వపడే సినిమా: అనసూయ

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మిస్తోన్న చిత్రం 'రజాకార్'. ఈ చిత్రం నుంచి 'భారతి భారతి ఉయ్యాలో' అనే పాటను రిలీజ్ చేశారు. రానున్న దసరా పండుగ సందర్భంగా ఈ పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన ఈవెంట్కు సీనియర్ పొలిటీషియన్, మాజీ మంత్రి డీకే అరుణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ.. 'ఎన్నో కష్టాలు పడి సినిమా తీసిన రజాకార్ టీంకు ఆల్ ది బెస్ట్. దేశమంతా ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటారు. మనం కూడా సెలెబ్రేట్ చేసుకుంటాం. కానీ మనకు ఆ రోజు స్వాతంత్ర్యం రాలేదని చాలా మందికి తెలియదు. సెప్టెంబర్ 17, 1948న స్వాతంత్ర్యం వచ్చిందని చాలా కొద్దిమందికే తెలుసు. కానీ ఆ రోజుని మనం ఇంతవరకు అధికారికంగా జరుపుకోలేకపోవడం మన దురదృష్టకరం" అన్నారు. అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ.. "ఇలాంటి ఓ సినిమా వస్తోందని, అందులో ఓ పాటను చేశానని చెప్పుకోవడానికి నేను ఎంతో గర్వపడుతున్నాను" అన్నారు!!

## రోషన్ అమ్మనాన్న పేరు నిలబెట్టాలి

'రోషన్ కాన్ఫిడెంట్గా కనిపిస్తున్నాడు. టీజర్ చూస్తేనే అర్థమైపోతుంది. తొలిసినిమానే ఇంత ఈజ్తో చేయడం చిన్నవిషయం కాదు. టీజర్ని బట్టి చూస్తే చాలా బలమైన కంటెంట్తో తీసిన సినిమాలా అనిపిస్తుంది. రోషన్ పెద్దహీరో అయి, అమ్మానాన్న పేర్లు నిలబెట్టాలి' అని హీరో నాని అన్నారు. రాజీవ్కనకాల, సుమ కనకాల తనయుడు రోషన్ కనకాల హీరోగా తెరంగేట్రం చేస్తున్న చిత్రం 'బబుల్గమ్'. మానస చౌదరి కథానాయిక. క్షణం, కృష్ణ అండ్ హిజ్ లీలా చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న రవికాంత్ పేరెపు దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మహేశ్వరి మూవీస్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం టీజర్ని మంగళవారం హైదరాబాద్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో నాని విడుదల చేశారు.



ఇంకా నాని మాట్లాడుతూ ' మరో సక్సెస్ఫుల్ హీరో తెలుగు చిత్రపరిశ్రమకు వచ్చాడని టీజర్ చూశాక అనిపిస్తున్నది. మానస, రోషన్ల స్క్రీన్ ప్రెజన్స్ బావుంది. కెమిస్ట్రీ కూడా బాగా కుదిరింది. దర్శకుడు రవికాంత్ క్లారిటీ ఉన్న దర్శకుడు. తన కంటూ ఓ సంతకం ఉంటుంది. అది టీజర్లో కనిపించింది. డిసెంబర్ 29న విడుదల కానున్న ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి' అన్నారు. సపోర్ట్ చేసిన అందరికీ హీరో రోషన్ కృతజ్ఞతలు తెలియజేశాడు. తల్లిదండ్రుల ఆశీర్వాదం, ప్రేక్షకుల అండదండలు తనకుంటాయని నమ్ముతున్నానని రోషన్ అన్నారు. రోషన్, మానస చాలా గ్రేస్తో తమ పాత్రలని పోషించారనీ, అందరికీ మంచి పేరుతెచ్చే సినిమా అవుతుందని దర్శకుడు చెప్పారు. ఇంకా చిత్ర యూనిట్ సభ్యులంతా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: సురేశ్ రగుతు, సంగీతం: శ్రీచరణ్ పాకాల.